క్లుప్తంగా

పోలీస్ స్టేషన్‌కు బారికేడ్ల వితరణ



రోటరీ క్లబ్ అందజేసిన బారికేడ్లు

పర్చూరు (చినగంజాం): ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిమిత్తం పర్చూరు పోలీస్ స్టేషన్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారు నాలుగు బారికేడ్లను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యుడు, దాత రావి సతీష్ బాబు సౌజన్యంతో సర్వో ఆయిల్ వారి ఆర్థిక సహకారంతో శనివారం అందజేశారు. ఎస్‌ఐ ఎన్. చెంచు ప్రసాద్ రోటరీ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కోట శ్రీనివాసరావు, కోట హరి ప్రసాద్, తోకల కృష్ణమోహన్, గడ్డిపాటి శ్రీనివాసరావు, బాబులు వెంకన్న, పాబోలు ఉదయ భాస్కర్, రోటరీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

చినగంజాం: కొత్తపాలెం పంచాయతీ మూలగాని వారి పాలెం గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి వార్షికోత్సవ పూజలు శనివారం ఘనంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, అన్నదానం చేశారు.

ఆగిన బైక్‌ను ఢీకొని వృద్ధునికి గాయాలు

బల్లికురవ: రోడ్డు క్రాసింగ్‌లో ఆగి ఉన్న బైకును టీవీఎస్ ఎక్సెల్‌పై వెళుతూ ఢీ కొట్టడంతో ఓ వృద్ధుడు గాయాల పాలయ్యాడు. ఈ ఘటన శనివారం మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిలో కొప్పెరపాడు గ్రామ సమీపంలోని వినుకొండ క్రాస్ రోడ్ వద్ద జరిగింది. కూకట్లపల్లి యానాది సంఘానికి చెందిన యండ్లా రత్నం, గ్రామం నుంచి మోపెడ్‌పై సంతమాగులూరు అడ్డరోడ్డుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.



తిమిడెదపాడులో లబ్ధిదారునికి సర్టిఫికెట్లు అందిస్తున్న ఆమంచి



జె.పంగులూరు: కల్లవారిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య



వేటపాలెంలో సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

జనం సంక్షేమం కోసమే జగనన్న సురక్ష

చీరాల: జనం సంక్షేమం కోసమే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కరణం బలరాం పేర్కొన్నారు. శనివారం ఈపూరుపాలెం, పట్టణంలోని ఒకటో వార్డు రాంనగరం, జయంతిపేట, వేటపాలెం మండలం అక్కాయిపాలెం జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను నేరుగా ఇంటివద్దకే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది వచ్చి ఇవ్వడం పారదర్శక పరిపాలనకు నిదర్శనమన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రా రెడ్డి, తహసీల్దార్లు ప్రభాకర్, అశోక్‌వర్ధన్, ఎంపీడీవోలు నేతాజీ, శర్మ, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఆకురాతి పద్మిని, మున్సిపల్ కౌన్సిలర్లు మొగిలి దీపిక, గొట్టిపాటి ఎబినైజర్, కీర్తి వెంకట్రావ్, బత్తుల అనిల్, గోలి జగదీష్, నలబోతుల రాజ్‌కుమార్, బిట్రా శ్రీను, పాలపర్తి నాగేశ్వరావు, బుర్ల సాంబశివరావు, గడ్డం శ్రీను, నాదెండ్ల కోటేశ్వరరావు, జంగిలి రామారావు, కోలా శివ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ మేలు

వేటపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ వేగవంతంగా సర్టిఫికెట్‌లు అంది మేలు జరుగుతుందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. అక్కాయిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో చేపట్టిన జగనన్న సురక్ష ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పథకాలు అందిస్తూ దేశంలో ఎక్కడా చేయని విధంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రతి పక్ష పార్టీల నాయకులు ఏమి చేయాలో పాలు పోక దుర్మార్గమైన రాజకీయాలకు పాల్పడుతున్నాయన్నారు. ఎంపీఈఓ ఎంవీఎస్ శర్మ, తహసీల్దార్ అశోక్‌వర్ధన్, గ్రామ ప్రత్యేక అధికారి ఐ. కాశీవిశ్వనాథ్, ఎంపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదిపూడి (కారంచేడు): రాష్ట్ర ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నామనడానికి జగనన్న పాలనే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆదిపూడి సచివాలయం వద్ద తహసీల్దారు ఎస్. వెంకటరత్నం అధ్యక్షతన, తిమిడెదపాడు గ్రామ సచివాలయం వద్ద ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన సభలను నిర్వహించారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, గ్రామ సర్పంచ్‌లు నాదెండ్ల నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు దండా కోటేశ్వరమ్మ, పూరిమెట్ల సుబ్బులు, పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి మదన్‌మోహన్ శెట్టి, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు, డీటీ సుశీలాదేవి, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, యర్రం లక్ష్మారెడ్డి, యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు, నూర్ అహ్మద్, దండా చౌదరిబాబు, కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ఈపూరుపాలెంలో పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, అధికారులు

జె.పంగులూరు: జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఏపీ శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. కల్లవారిపాలెం, అలవలపాడులో శనివారం మాట్లాడారు.

ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీల, యర్రం శ్రీనివాసరెడ్డి, రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్‌లు జక్రీన్, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు నన్నేసాహెబ్, తహసీల్దార్ ఐ. పద్మావతి, ఎంపీడీఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: శంఖవరప్పాడు గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి(సంతమాగులూరు): మక్కెనవారిపాలెం–2 గ్రామంలో, కామేపల్లి గ్రామంలో చైతన్య ప్రసగించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వలంటీర్లు పాల్గొన్నారు.

మేదరమెట్ల: పథకాల లబ్ధిని అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. మేదరమెట్లలో శనివారం సర్టిఫికెట్లను అందచేశారు. బాచిన కృష్ణచైతన్య, ఆర్‌డీవో సరోజిని, డ్వామా పీడీ శంకర్‌నాయక్, తహసీల్దార్ సుశీల, ఎండీవో సురేష్‌బాబు, ఎంపీపీ ప్రసన్నకుమారి, సర్పంచ్‌లు ఎలిశమ్మ, విజయకుమార్ పాల్గొన్నారు.

బల్లికురవ: కృష్ణ చైతన్య బల్లికురవ, పెద అంబడిపూడి సచివాలయాల్లో 760 అర్జీలు అందజేయగా పత్రాలను అందజేశారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, అంబడిపూడి సర్పంచ్ కుసుమ కుమారి, తహసీల్దార్ కె. రవిబాబు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: మండల ప్రత్యేకాధికారి సీహెచ్ హనుమంతరావు శనివారం కొత్తపాలెం, పల్లెపాలెం పంచాయతీలో.. తహసీల్దార్ పా పార్వతి, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, పల్లెపాలెం పంచాయతీలో ఎంపీడీఓ కె. స్వరూపరాణి, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఏపీఎం అంజిబాబు, కార్యదర్శి బాబురావు, పల్లెపాలెం పంచాయతీలో సర్పంచ్ సైకం మణి, కార్యదర్శి నాగేంద్రం పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): తహసీల్దార్ కోటంరాజు సంధ్యశ్రీ శనివారం ఉప్పుటూరు సచివాలయం వద్ద పథకాల గురించి వివరించారు. ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ ఆధ్వర్యంలో పలు అర్జీలను పరిష్కరించారు. మండల ప్రత్యేకాధికారి సుధాకర్, సర్పంచ్‌లు ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, మల్లా అంజమ్మ, ఉప సర్పంచ్ తులసి రాజ పాల్గొన్నారు.

మార్టూరు: జగనన్న సురక్ష పథకంలో భాగంగా బొబ్బేపల్లి, రాజుగారి పాలెంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ సురేష్ బాబు, సర్పంచ్‌లు తాళ్ళూరి లావణ్య, ఉప్పలపాటి తిరుపతిరాజు, ఎంపీపీ భుక్యా శాంతి భాయి, ఎంపీటీసీ సభ్యుడు దండా హరిబాబు పాల్గొన్నారు.



మేదరమెట్లలో సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా



కొత్తపాలెంలో పత్రాలు అందిస్తున్న ప్రత్యేకాధికారి హనుమంతరావు, తహసీల్దార్ పార్వతి



పర్చూరు: పత్రాలను అందిస్తున్న తహసీల్దార్ సంధ్యశ్రీ, ప్రత్యేకాధికారి సుధాకర్

వైద్యులు ప్రాణదాతలు



ఇంకొల్లులో వైద్యులను సత్కరిస్తున్న సిబ్బంది



వేటపాలెంలో డాక్టర్ రామానుజాన్ని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు



పర్చూరులో వైద్యులను సత్కరిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

చినగంజాం: తల్లిదండ్రులు మనిషికి ప్రాణాలు పోస్తే వైద్యులు సకాలంలో వైద్యం అందించి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వైద్యాధికారులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు, చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్. విజయభాస్కర్, సాయి శ్రీ చరణ్, సంతరావూరు వైద్యాధికారి కీర్తి సరోజలకు ఆసోది బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మలపెంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైద్యుల సేవలను కరోనా సమయంలో ప్రతి ఒక్కరూ గుర్తించామని వారిని కనీసం వైద్యుల దినోత్సవం రోజైనా వారిని సత్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌ఐ కె. సురేష్, సీహెచ్‌ఓ ఝాన్సీరాణి, బేబీ రాణి, శ్యాంసుందర్, డీఈఓ పాదిలి రాఘవ, సుశీల, సుబ్బారావు, సూపర్ వైజర్‌లు, స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు. డాక్టర్ దినోత్సవం పురస్కరించుకొని వాల్మీకి వృద్ధాశ్రమంలో శనివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీహెచ్‌సీ వైద్యులు సాయి శ్రీ చరణ్, డాక్టర్ జేడీ అంజనేయులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వైద్యాధికారి సాయి శ్రీ చరణ్ వివరించారు. భారత్ నిర్మాణ్ వలంటీర్ ఈ గోవిందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు ఏ. లక్ష్మి, ఉలిచి ఏసుబాబు, శిఖరం కోటయ్య పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడిన వ్యక్తులు వైద్యులని పర్చూరు ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ మామిడిపాక హరి ప్రసాదరావు అన్నారు. పర్చూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీజే సునీత, డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీదేవి, స్టాఫ్ నర్సు ఎం, సంధ్యారాణిని ఘనంగా సన్మానించారు. శీరాం వెంకట సుబ్బారావు, పోలిశెట్టి గురుబాబు, పొత్తూరి వెంకటేశ్వరరావు, మామిడిపాక కిరణ్‌కుమార్, కొత్తూరి బుజ్జి, ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల: వైద్యం అంటే ఓ వృత్తిలా కాకుండా మనుషుల్ని బతికించే ఓ మహాశక్తిగా 24 గంటలు ప్రజలకు వైద్యసేవ చేస్తున్న వైద్యులన్ని గౌరవించడం అందరి బాధ్యతని శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఆర్థోపెడిక్ డాక్టర్ కృష్ణ చైతన్యను సత్కరించారు. లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ, యూరాలజిస్ట్ ఎస్‌వీ కృష్ణారావు, డాక్టర్ తులసీరామ్, డాక్టర్ చెరుకూరి పింకి, సీనియర్ ఆప్తమాలిక్ అసిస్టెంట్ తాడివలస కుమార్, తాడివలస సురేష్, జి.నారాయణ, రమేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: వైద్యులు దేవునితో సమానమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహ న్‌రావు పేర్కొన్నారు. డాక్టర్ రాజకుమార్, డాక్టర్ అనిత, కే రామా నుజం, డీఎస్‌ఆర్ చక్రవర్తి, శివరామకృష్ణను శనివారం సన్మానించారు. క్లబ్ కార్యదర్శి సురేష్, రోటేరియన్స్ కొత్త శ్రీనివాసరావు, కారంచేటి శివరామకృష్ణ, కదిరి బాష పాల్గొన్నారు.

ఇంకొల్లులో వైద్యులకు ఘన సన్మానం

ఇంకొల్లు (చినగంజాం): అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం వైద్యులు డాక్టర్ ఎమీమా, అంజలిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. కేక్‌ను కట్ చేసి వైద్యుల ప్రాముఖ్యతను వివరించారు. సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, పీహెచ్‌ఎన్ సహస్ర, సూపర్‌వైజర్‌లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను శాలువతో రోటరీ సభ్యులు సత్కరించి ఘనంగా సన్మానించారు. బ్రెడ్, మజ్జిగ పంపిణీ చేశారు. రోటరీ కొర్రపాటి కాజారావు, కాజా హుస్సేన్, సాంబశివరావు, వైద్యులు పాల్గొన్నారు.



హాస్పిటల్‌లో డాక్టర్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం



వైద్యులను సత్కరిస్తున్న బ్రహ్మానంద రెడ్డి

వైద్యశాలను పరిశీలించిన కలెక్టర్



మేదరమెట్లలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల తమ్మవరం రోడ్డులో గల యర్రం చినపోలిరెడ్డి ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ పి.రంజిత్ బాష శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మించిన వైద్యశాలను పరిశీలించారు. పీహెచ్‌సీలో అందిస్తున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డీవో సరోజిని, డాక్టర్లు ఎస్‌వీ సుబ్బారావు, చిట్టిబాబు, వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

24 మందికి ప్రోత్సాహకాలు



బల్లికురవలో మెటీరియల్ అందజేస్తున్న ఎంఈవో విద్యా వికాస్

బల్లికురవ: ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించమే తమ ధ్యేయమని మార్టూరు విద్యా వికాస్ అధ్యక్షుడు వివేకానంద కృష్ణమూర్తి అన్నారు. శనివారం బల్లికురవ ఉన్నత పాఠశాలలో ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల్లో అత్యధిక మార్కులతో ప్రతిభ చూపిన 24 మంది విద్యార్థులకు జీకే బుక్స్, ఎస్ఎంఎస్ మెటీరియల్ అందజేశారు. ఎంఈవో కె. రమేశ్‌బాబు, పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, విద్యా వికాస్ కో ఆర్డినేటర్లు జి. కోటేశ్వరరావు, జి. వెంకట్ పాల్గొన్నారు.

రోటరీ నూతన కార్యవర్గం ఎంపిక

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ పర్చూరు నూతన కార్యవర్గం ఎంపిక శనివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడుగా నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శిగా పంబి సదానందరెడ్డి, కోశాధికారిగా కోమటి ఆంజనేయులుతో పాటు మిగిలిన కార్యవర్గం ఎంపిక నిర్వహించారు.

వాహనదారులకు చట్టంపై అవగాహన

చినగంజాం: నో యాక్సిడెంట్ డే పురస్కరించుకొని వాహన దారులకు వాహన చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని చినగంజాం ఎస్‌ఐ కె. సురేష్ శనివారం నిర్వహించారు. 25 కేసులు నమోదు చేసి రూ. 3500 నగదు జరిమానా వసూలు చేశారు.

నర్సరీల నిర్వహణలో జాగ్రత్త

చినగంజాం: నర్సరీల నిర్వాహణ విషయంలో సిబ్బంది పూర్తి స్థాయిలో శ్రద్ధ తీసుకోవాలని ఉపాధి హామీ పీడీ శంకర్ నాయక్ అన్నారు. శనివారం చినగంజాం, పల్లెపాలెంలోని నర్సరీలను పరిశీలించారు. జేఈ సురేష్, ఎ. సుదర్శన్, నర్సరీల నిర్వాహకులు సీహెచ్ కళ్యాణ్‌కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష మండల షెడ్యూల్ విడుదల

మార్టూరు: జగనన్న సురక్ష పథకం గ్రామాల వారీ షెడ్యూల్‌ను ఎంపీడీఓ కె. కృష్ణకుమారి శనివారం ప్రకటించారు. జూలై 3వ తేదీ బొల్లాపల్లి, ఇసుకదరిశి, 5 కోలలపూడి, కోనంకి, 7న ద్రోణాదుల 1,2 సచివాలయాలు, 10న వలపర్ల 1,2 సచివాలయాలు, 12న జొన్నతాళి, నాగరాజుపల్లి, 14వ తేదీ రాజుపాలెం, మార్టూరు 1 సచివాలయం, 17న మార్టూరు 2,4 సచివాలయాలు, 19న చిమ్మిరిబండ, మార్టూరులో అందిస్తారని తెలిపారు.

రక్తదానం విలువైనది

చీరాల అర్బన్: రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని చీరాల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుభాషిణి అన్నారు. రోటరీ సామాజిక భవనంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో రక్తదాన శిబిరాన్ని చీఫ్ మేనేజర్ వి.రామానాయుడు, క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు ప్రారంభించారు. 16 మంది రక్తదానం చేశారు. మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, చీరాల కృష్ణమూర్తి, బండారుపల్లి హేమంత్‌కుమార్, డీవీ సురేష్, జీవై ప్రసాద్, గుర్రం రాఘవరావు, వలివేటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

చీరాల రూరల్: చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ఆర్అండ్‌పీఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి, చైతన్య మనోవికాస పునరావాస కేంద్రానికి, నవాబు పేటలోని పాండురంగా వృద్ధాశ్రమాలకు విడివిడిగా 25 కేజీల చొప్పున 75 కేజీల బియ్యం బస్తాలు అందచేశారు. అధ్యక్ష, కార్యదర్శులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ మాట్లాడారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా తమవంతు బాధ్యతగా విస్తర్ల సుభాషిణి, గుర్రం బధరి, డేగల తిరుపతిరావు, చింతా రమేష్, జీవై ప్రసాద్, పి. జగన్‌మోహన్‌రావు, జాలాది కృష్ణ, వంగర పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

అర్హతే ప్రమాణికంగా పథకాలు



మేదరమెట్లలో మాట్లాడుతున్న కృష్ణ చైతన్య

మేదరమెట్ల: అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందిస్తామని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మేదరమెట్లలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లిన ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం అందిచే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బుక్‌లెట్‌లను అందించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే కేవలం అర్హత మాత్రమే చూస్తున్నారని అంతే కాకుండా ఇంటివద్దకు పథకం వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సులు, మధ్యవర్తులకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేదని అంతే కాకుండా కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగే వరకు తిరిగేవాళ్లన్నారు. సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, వైస్ ఎంపీపీ జీ.నరేష్‌కుమార్, ఈవో శ్రీనివాసరావు, గ్రామ నాయకులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు అఖిలేష్ యాదవ్ ఆదర్శం

చీరాల: చిన్న వయస్సులోనే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్ర అభివృద్ధిలో ప్రత్యేక ముద్రవేసిన అఖిలేష్ యాదవ్ యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే కరణం బలరాం పేర్కొన్నారు. శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కరణం మూలాయం సింగ్ యాదవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించిన అనంతరం మాట్లాడారు. సమాజ్‌వాద్ పార్టీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు గవిని మురళి, నాయకులు పులి వెంకటేశ్వర్లు, గవిని నారాయణ, పులి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు,నర్రా బ్రహ్మయ్య, చావాలి వాసు, బుర్ల సాంబశివరావు, శ్యామ్సన్, దబ్బకూటి వెంకట సుబ్బయ్య, చప్పిడి రామచంద్రరావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ్‌వాజ్ పార్టీ ఆధర్యంలో..

సమాజ్‌వాజ్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ వినయ్ పురుష్ యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కరణం

నాణ్యమైన భోజనం అందించాలి

చినగంజాం: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనం విషయంలో ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకొని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మండల ప్రత్యేకాధికారి సీహెచ్ హనుమంతరావు, తహసీల్దార్ పి. పార్వతి సూచించారు. శనివారం కొత్తపాలెం పంచాయతీ మూలగాని వారిపాలెం ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పంపిణీ పరిశీలించారు. సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి, తహసీల్దార్